Q.P. Code : 10106

**First Semester B.A./B.Sc./B.Sc.(FAD)/B.Com./B.B.A./B.C.A./ B.H.M./B.B.M. Degree Examination, November/December 2019**

*(CBCS Scheme)*

**Language Telugu**

**Paper I – CLASSICAL POETRY, PROSE AND GRAMMAR**

*Time : 3 Hours]* *[Max. Marks : 70*

*Instructions to Candidates : All questions are compulsory.*

I. ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సరియైన సమాదానాలు రాయండి : **(10 × 1 = 10)**

1. నన్నయ మహాభారత రచన ఎవరి కోరికపై రచించాడు?

   (a) నరేంద్రుడు (b) శ్రీకృష్ణదేవరాయలు

   (c) మనుమసిద్ధి (d) రాజరాజ నరేంద్రుడు

2. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

   (a) రాజరాజ నరేంద్రుడు (b) ప్రోలయ మేమారెడ్డి

   (c) శ్రీకృష్ణదేవరాయలు (d) మనుమసిద్ధి

3. కవిసార్వభౌమ బిరుదాంకితుడు

   (a) నన్నయ (b) తిక్కన

   (c) పోతన (d) శ్రీనాథుడు

4. భోజరాజీయం గ్రంథకర్త

   (a) పెద్దన (b) ధూర్జటి

   (c) అనంతామాత్యుడు (d) కంకంటి పాపరాజు

5. నాయని కృష్ణకుమారి ఏ విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డీ., పట్టాను పొందింది?

   (a) కాకతీయ విశ్వవిద్యాలయం (b) ఉస్మానియా విశ్వవిద్యాలయం

   (c) నాగార్జున విశ్వవిద్యాలయం (d) ఆంధ్రా విశ్వవిద్యాలయం



Scanned by CamScanner

6. అప్పజోడు వెంకట సుబ్బయ్య ఏ విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డీ., పట్టాను పొందింది?

(a) కాకతీయ విశ్వవిద్యాలయం (b) ఉస్మానియా విశ్వవిద్యాలయం

(c) నాగార్జున విశ్వవిద్యాలయం (d) ఆంధ్రా విశ్వవిద్యాలయం

7. వేమన పాఠ్యభాగ రచయిత ఎవరు?

(a) మల్లంపల్లి సోమశేఖర శర్మ (b) దేవులపల్లి కృష్ణశాస్త్రి

(c) జి.వి. కృష్ణారావు (d) రాయప్రోలు సుబ్బారావు

8. భావ కవితా పితామహుడు ఎవరు?

(a) రాయప్రోలు సుబ్బారావు (b) చలం

(c) శ్రీశ్రీ (d) జాషువా

9. మత్తేభం గణాలు ఏమిటి?

(a) భరనభభరవ (b) నజభజజజర

(c) మసజసతతగ (d) సభరనమయవ

10. దాసి కొడుకయినా కాసులుంటే రాజు అన్న వాక్యం ఏ పాఠ్యభాగంలోనిది?

(a) కన్ను (b) తెలుగు సామెతలు

(c) వేమన (d) బకవధ

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భ సహిత వ్యాఖ్యాలు రాయండి : **(3 × 4 = 12)**

1. ఆత్మఘాతంబు మహాపాతకంబు
2. విద్యయును మూఁడు తరముల వెడలవలయుఁ
3. మూఁతి నిడక ముగ్రసత్త్వములు గలనీటన్
4. పుణ్యం కొద్దీ పురుషులు దానం కొద్దీ బిడ్డలూ
5. సాహిత్యం ఎవరిదైనా పాకం తెలుగునాటిది



Scanned by CamScanner

III. ఈ క్రింది వానిలో పద్యభాగం నుండి **ఒకదానికి** గద్యభాగం నుండి **ఒకదానికి** సమాధానం రాయండి : (2 × 8 = 16)

పద్యభాగం

1. వినత, కద్రువల సంవాదాన్ని వివరించండి.
2. గోవ్యాఘ్ర సంవాదం సారాంశాన్ని వివరించండి.

గద్యభాగం

1. తెలుగు సామెతలను గురించి వివరించండి.
2. కన్ను మహాత్మ్యం గురించి కవి ఏ విధంగా వర్ణించారు.

IV. ఈ క్రింది వానిలో పద్యభాగం నుండి **రెండింటికి** గద్యభాగం నుండి **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి : (4 × 3 = 12)

పద్యభాగం

1. కుంతి దేవిని గురించి రాయండి.
2. పార్వతి దేవి వ్యాసునికి భిక్ష పెట్టిన విధానాన్ని తెలపండి.
3. ఆవు నీతికి సంతోషపడిన పులి ఏమని పలికింది?

గద్యభాగం

1. వ్యక్తిగత వివేచనా సంబంధి సామెతలను వివరించండి.
2. వేమన కర్మలను ఏ విధంగా ప్రశ్నించాడు?
3. రాయప్రోలు సుబ్బారావు గురించి సంక్షిప్తంగా రాయండి.

V. ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** భావము రాయండి : (1 × 5 = 5)

1. కాదని పూని పల్కుటయుఁ గద్రువ పన్నిద మేమి దీనికి?
న్వా దిదియేల? రిత్త యునినన్ విని యావతి నిక్కమేని నీ
వేది పణంబుగాఁ దలఁచి యేర్పదఁ జెప్పితి దాని కేసు సం
వాదము సేయుదాన గురువంబుగ నొక్కటి నిశ్చయింపుమా!

2. మునుమునుబుట్టె నాకు నొక ముద్దులపట్టి, యతండు పుట్టియే
డెనిమిదినాళ్ల పాటిగలఁ, డింతియ పూరియు మేయనేరఁ డేఁ
జని కడుపార జన్ గుడిపి చయ్యన వచ్చెద, నన్నుఁ బోయిర
మ్మని సుకృతంబుగట్టికొనవన్న! దయాగుణ ముల్లసిల్లఁగన్



Scanned by CamScanner

VI. (a) ఈ క్రింది వానిలో మూడింటికి వ్యాకరణ కార్యములు రాయండి : (3 × 3 = 9)

1. వికృతాక్షులు
2. నరేంద్ర
3. ఎటువోయె
4. కానియది
5. అక్కాలంబు

(b) ఈ క్రింది పద్య పాదానికి గణ విభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలపండి : (1 × 3 = 3)

జననిం బాసి జనించునట్టి తనయిచ్చం బక్షినాథుందునుం

(c) ఈ క్రింది పద్యము నందలి అలంకారమును వివరించండి : (1 × 3 = 3)

అనినఁ బులి గోవుపై నె
త్తినకేలును, భీషణాకృతియుఁ బటమున వ్రా
సినచిత్తరురూపువిధం
బున ఖచరుల కద్భుతంబు పాదలగనుండెన్

---



Scanned by CamScanner